# మన మధ్య దూరం వుంది!

శ్రీసుభా

రంగనాయకులుగారు కూతురు ప్రమీల తన మాటను అంతచేటు ఖాతరు చేయకుండా మొహం మీదే తిరస్కరిస్తుందనుకోలేదు. తన పెంపకంలో, ఫక్తు తన ఆధ్వర్యంలో పెరిగిన కూతురు తనకే ఎదురు తిరగడం ఆయనకు వెన్నుమీద చరిచినట్టయ్యింది.

ప్రమీల తను తెచ్చిన సంబంధం కాదన దనుకున్నాడు ఆయన. ఆ భరోసాతోనే పెళ్ళి వారితో కొంచెం చొరవగా మాట్లాడాడు. ప్రమీల తన అభిమానం మీద దెబ్బకొట్టలేదు. తనని అవమానం చేసింది. అదీకాదు-యిరవై ఏళ్ళు ఎదిగి చదువుకొని కన్న తండ్రిని సవాల్ కూడా చేసింది.

"నా అభిప్రాయం ముందుగా అడిగి వుండ వల్సింది."

"నువ్వు ఇంతచేటు స్వాతంత్ర్యం ప్రకటిస్తావని నాకు తెలియలేదు మరి" కోపంగా అన్నాడు ఆయన.

"మీరింత తొందరపాటుతో మాటిస్తారని నేను వూహించలేదు. పెళ్ళి కొడుకుని చూసి అతని మొహం మీదే "నువ్వు నాకు నచ్చలేదు" అని తేల్చిపారేయడం సంస్కారం అవుతుందని నేను అనుకోలా."

"ఇంతకీ నువ్వు అనేదేమిటీ?" చిరాగ్గా అడిగాడు.

"నాన్నగారూ, మీరు ఏమీ అనుకోవద్దు. ఇక్కడ మీ గౌరవం దెబ్బ తింటుందని ఆలోచిస్తే నేను మీకు నేరస్తురాలిగా, మీ మాట వినని దానిగా కన్పిస్తాను, నాకు నచ్చని సంబంధము చేసి మీరు సంతృప్తిపడతానంటే అందుకోసం నేను తలూపితే అప్పుడు నేను యాభై ఏళ్ళ క్రితం జనాభాకి వారసురాలినవుతాను. నాకు నేను కోరిన స్వేచ్ఛ, ధైర్యం ఇచ్చిన మిమ్మల్ని ఇంతకాలం తర్వాత మరోరకంగా వూహించుకోమనకండి! పెళ్ళి అయి అత్తవారింటికి వెళ్ళి నేను బ్రతికి వున్నంతకాలం మిమ్మల్ని ఆడిపోసుకొనే శిక్ష నాకు మీరు వెయ్యద్దు...."

"ఎక్కడికి వెడుతున్నావ్?"

"ఈ విషయం అమ్మతో కూడా చెప్పాలి నాన్నా! తండ్రిని ఎదిరించినందుకు నన్ను తిట్టడానికీ ఆపైన కన్నీరు నింపుకోవడానికీ అమ్మ తయారుగా వుండి వుంటుంది."

"మధ్యలో దాని ప్రసక్తి ఎందుకు!" రంగనాయకులు చిరాగ్గా అరిచాడు.

ప్రమీల కోపంతో చూస్తున్న తండ్రినిచూసి తలొంచుకొని నవ్వుకొని—

"మీరు అన్నం తిని అరగంట అయ్యింది. న్యాయంగా అయితే తాంబూలం వేసుకొని చుట్ట కాల్చుకుందుకు అగ్గిపెట్టె తేనందుకు నా మతిమరుపు మీద పెద్ద లెక్చర్ యిచ్చేవారు. మీకు అగ్గిపెట్టె తెస్తాను" ప్రమీల లోనికి వెళ్ళింది.

"ఇది దీనికి పుట్టిన బుద్ధికాదు, దీనిబుర్రలో చెదపురుగులు దొలవడానికి కారణం అది, అదే... " అనుకొన్నాడు రంగనాయకులుగారు.

★ 'నేడు' నిన్నకు 'రేపు' అయినా, రేపటికి మాత్రం 'నిన్న' అయికూర్చుంటుంది. ఒకతరం చెయ్యలేని సాహసం మరో తరం అతి సాధారణమైన కార్యంగా చేయగలగడంలో చిత్రమేముంది? ★

దాంతో రంగనాయకులుగారికి కోపం రెట్టింపు అయ్యింది. రెండేళ్ళనాడు తన మాట ఖాతరు చెయ్యకుండా కాలేజీలో తనతోపాటు ఉద్యోగం చేస్తూన్న పిల్లని ప్రేమించి ఆ అమ్మాయి కోసం ఇంట్లోంచి వెళ్ళిపోయిన కొడుకు రంగనాధ్ గుర్తొచ్చాడు. వాడూ ఇంతే! పాతి కేళ్ళు పెంచి చదువు చెప్పించి ఉద్యోగం వేయిస్తే జీవితంలో అన్నీ అమరిన తర్వాత రెక్కలు విప్పుకొని ఎగిరిపోయాడు. వెళ్ళే ముందు గర్వంగా ధీమాగా తనని ఎదిరించి తనకి నీతులు చెప్పి వాకిలి దాటాడు. ఆవేళ గుండెల్లో రగిలిన మంట, శరీరంలో రక్తం వేసిన పొంగు తనింకా మర్చిపోలేదు.

"మగపిల్లలకి విశ్వాసం వుండదు. నీకన్నా అది నయంరా. ఇంతవరకూ నే గీచిన గీటు దాటలేదు."

"మన పిల్లలు మనకి భయపడేటట్టు వుండా లని కోరుకోవడం అన్యాయం."

"ఎదిరించాలి, రొమ్ము మీద తన్నాలి. అది గొప్ప అంటావు. అవునా?"

"అది కాదు....నా వుద్దేశం."

"మీరంతా స్వార్థపరులురా."

రంగనాథం వెళ్ళిపోయాడు.

రెండేళ్ళకి మళ్ళీ మరో సమస్య. కలలో కూడా వూహించలేదు, మరో దెబ్బ తగులు తుందని. ప్రమీల కూడా అన్నగారి బాటలో ప్రయాణం చెయ్యడానికి వుబలాటపడుతుందని తలపేనయినాలేదు. తను ఏనాడూ తన తండ్రిని ఎదిరించలేదు. తల్లి మాట కాదనలేదు.

రంగనాయకులుగారి మనస్సు కలుక్కు మంది. నిజమే! తల్లి దండ్రులు గీచిన గీటు దాటని అపర శ్రీరామచంద్రమూర్తి తను. తనని చుట్టాల్లో అందరూ పొగిడేవారు. నిజంగా తను తల్లిదండ్రుల్ని ఎదిరించలేదా? లేదు... లేదు....ఎదిరించాలనుకొన్నాడు. పోట్లాడాలను కొన్నాడు, ఆరోజు. పంతంపట్టి ఇంట్లోంచి చెప్పి పెట్టకుండా పరారీ అవ్వాలనీ అనుకొ న్నాడు. అనుకొన్నది అనుకొన్నట్టు జరిగితే అందరికీ అందలమే అందుబాటయితే అందం వుండదేమో! పైచదువు కోసం, హోదా కోసం తను తాపత్రయపడలేదు. కానీ ఎదురింటి జానకి కోసం కలలు కన్నాడు. జానకి కోసం జీవితాన్ని ఎన్నో మలుపులు, అవి ఎంతటి ఇబ్బందితో కూడుకున్నవయినా తీసుకోవాలను కొన్నాడు. కానీ....ప్రేమించుకొన్న వాళ్ళం దరూ పెళ్ళి చేసుకొంటే మనుషుల్లో భగ్న ప్రేమికులు మిగలరేమో! చిన్నకారణాలు భూతద్దంలో పెరిగి పెద్దవయి మనుష్యుల్ని మెలితిప్పి మెడలు వంచి జీవితం నుంచి దూరం చేయడం సహజం!

ఇంట్లో ఒక్క వ్యక్తి, సంఘంలో ఓ బల మైన అగ్రుశ్య శక్తి, లేక రక్తసంబంధం, అదీగాకపోతే కన్నీళ్ళు, ఏవో ఒకటి జీవితానికి అడ్డుగోడలవడం జరుగుతుంది.


రంగనాయకులు లోకంలో చాలా మందిలా మనసు రాయి చేసుకొని మామూలు మనిషి అయ్యాడు. కానీ మనసు రాయి అవడం ఎక్కడా జరగదు. అది తాత్కాలికంగా గడ్డ కడుతుంది. అందుకే ఎప్పుడో ఒకప్పుడు అది జ్ఞాపకాలతో ద్రవిస్తుంది. వ్యక్తుల చేష్ట లతో వికావికలమవుతుంది. తను చెయ్యని పని తను సాధించలేని పని ఒకనాడు కొడుకు, ఈ రోజు కూతురు తనతో ఘర్షణపడి భేటీ వేసు కొని విజయం సాధించబోతూంటే రంగ నాయకులుగారిలో సంఘర్షణ పుట్టింది.

తన వారసులకి ముందుదారి సుగమం చేసి తను ఆదర్శంగా నిలబడాలో-తనలాగే తన పిల్లలు కూడా తండ్రి మాట జవదాటకుండా జాగ్రత్తపడాలో తేల్చుకోలేకపోతున్నాడు.

అహంకారం, ఆప్యాయత, ఆకర్షణ త్రిభుజాలై విడిపడుతున్నాయిగాని త్రిభుజంగా ఇమడలేకపోతున్నాయి ఆయనలో. అటుగా వచ్చిన భార్య కామేశ్వరిని చూస్తే ఆయనకు కోపం ఆగింది కాదు.

* * *

తల్లి అంత సూటిగా ప్రశ్నించేసరికి ప్రమీల మొదట తల వంచుకొంది....ఏం జవాబు చెప్పాలో తెలియలేదు.




"నాన్నతో పోట్లాడాను....కానీ నిజం చెప్ప లేకపోయాను. ఎలా చెప్పమంటావమ్మా.... ఆయన నన్ను మాట్లాడనివ్వడంలేదసలు."

"పోనీ నేను చెప్తాను సరేనా?"

"వద్దమ్మా...." కంగారుగా అంది ప్రమీల.

"ఏం?"

"నాన్న కోపంలో వున్నాడు. నన్ను ఏమీ అనకపోవచ్చు. కానీ వాళ్ళింటికి వెళ్ళి గొడవ చేస్తే!"

"అయితే ఏం చెయ్యమంటావ్?"

"నువ్వే చెప్పమ్మా!"

"నేనా...."

"అవునమ్మా! నువ్విప్పుడు కలగజేసుకోక పోతే నా బ్రతుకు నాశనం అవుతుంది. నా మాట వినమ్మా...." ప్రమీల గారంగా అంది.

"సరే నువ్వు పోయి పడుకో... ఆ ఇదే

# పురపాలక సంఘాలు, పంచాయతీ సంస్థలు

మీ నగరాన్ని, పట్టణాన్ని, గ్రామాన్ని అందంగా, ఆహ్లాదకరంగా, చల్లని ప్రదేశాలుగా తీర్చిదిద్దుకోండి.

రహదారులకు యిరుప్రక్కల, కార్యాలయాలలో, పాఠశాలల్లో, ఉద్యానవనాలలో, ఖాళీప్రదేశాలలో మొక్కలు నాటే యీ తరుణంలో (జూలై—ఆగష్టు) చెట్లను నాటండి.

మొక్కలు సలహాలు ఉచితం

సంప్రదించండి.

**జంటనగరాల్లో:**


డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
విస్తరణ విభాగం,
హైదరాబాదు-500 004.
ఫోన్ నెం: 30631 (ఎక్స్-45)

**జిల్లాల్లో:**

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
జిల్లా కేంద్ర స్థానాలు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

14/78-79




చెప్పడం మళ్ళీ నాకు తెలియకుండా అతగాణ్ణి నువ్వు కల్సుకోకూడదు.... సరేనా?"

"అలానే...." తల్లి చేతిలో చెయ్యివేసి ప్రమీల తన గదిలోకి వెళ్ళిపోయింది.

కామేశ్వరమ్మగారు మంచంమీద కూర్చుంది. తర్వాత చుట్టిన పక్కమీద వత్తిగిలి పడుకొంది. నిజమే-కూతురికి తను నిజం చెప్పలేదు. భర్త తనని ఎలా వేధించిందీ ఎలా ఆజ్ఞలు పెట్టిందీనూ; తను చూచాయగా చెప్పింది కూడా.

"అంటే ఎద్దునడిగి గంత కట్టాలంటావా?"

"ఈ రోజుల్లో అదే మంచిపని. మనుషులు కాబట్టి మనం మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి."

"నీ సలహా నా కనవసరం."

"అది కాదు నా మాట వినండి. అది ఒకవేళ ఎవర్నయినా ప్రేమించిందేమో; నన్ను కనుక్కోమంటారా?"

"అంటే...."

"మనం తెచ్చిన సంబంధం ఒట్టినే అది ఎందుకు కాదంటుంది?"

"నాకదంతా అనవసరం....నా మాట అది విని తీరాల్సిందే. అది వినేటట్టు నువ్వు చెయ్యవల్సిందే."

"బావుంది మధ్య నాదేముంది?"

"నీ కూతురేగా అది....సర్ది చెప్పు."

"నా మాట వినండి....వాడిలా యిది కూడా....కాదు అలా జరగదనుకోండి. మనం వాళ్ళ ముద్దు చెల్లించలేదని వాళ్ళెందుకు మనసు విరుచుకుని బాధ పడాలి? వాళ్ళు బాధపడ్డం మనకి మాత్రం సంతోషమా....మనంతట మనం కలతల్ని కోరి ఆహ్వానించద్దండీ."

రంగనాయకులుగారు వినలేదు.

భర్తతో మాట్లాడిన మాటలన్ని తూచా తప్పకుండా తిరిగి గుర్తుచేసుకొంది కామేశ్వరమ్మగారు. భర్త తన దారికి వస్తాడనీ ఇద్దరూ కలిసి కూతురు సుఖం కోసం కొత్తదారి వేయగలరనే నమ్మకం ఆవిడలో సన్నగిల్లడం మొదలయ్యింది. తలక్రింద పెట్టుకొన్న చేతిమీదకి కన్నీరు పడుతోంది. చెయ్యి తీసుకుని పమిట కొంగుతో కళ్ళు వత్తుకొంది.

చిన్నప్పటి నుంచి కారుతూనే వున్నా ఈ

# నేటియువకులకు మేటి పిలుపు

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు సన్నద్ధంకండి

మీ విద్యాసంస్థను పచ్చని వృక్షాలతో కళకళలాడించడానికి పైసాకూడా ఖర్చుకాదు. చెట్లవల్ల నీడ లభించడమేగాక పరిసరాలు ఆకర్షణీయమవుతాయి.

మొక్కలు నాటే తరుణం ఆసన్నమైంది.

అన్నిరకాల మొక్కలు, సలహాలు ఉచితం

సంప్రదించండి

**జంటనగరాలలో:**

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
విస్తరణ విభాగం,
హైదరాబాదు-500 004.
ఫోన్ నెం; 30531 (ఎక్స్-45)


**జిల్లాల్లో:**

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
జిల్లా కేంద్ర స్థానాలు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

**15/78-79.**

(వి) చిత్ర విజ్ఞానం



1974లో పోర్చుగల్ "కాలరా" వాత బడింది. వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. బెర్లిన్‌లోని రాబర్ట్‌కోష్ ఇన్‌స్టిట్యూటు పరిశోధకులు యీ "కాలరా"కు మూలకారణమైన క్రిమి "అంగోలా" జాతికి చెందినదని తేల్చారు. జెనీవాలోని "వరల్డ్ హెల్త్ ఆర్గనై-జేషన్" (WHO) సాయంతో, వెంటనే సరైన విరుగుడు మందును తయారుచేసి పంపి పోర్చుగల్‌లో కాలరాను అదుపులోకి తెచ్చారు. కాలరా క్రిమిని 1883లో రాబర్ట్‌కోష్ కనిపెట్టాడు. ఈయన పరిశోధనలు క్షయ, గాయాలనుండి ఏర్పడే పుండ్లూ మొదలగు వ్యాధులను అరికట్టడానికి కూడా ఎంతగానో తోడ్పడ్డాయి. 1905లో ఈయనకి నోబెల్ బహుమతి లభించింది. బెర్లిన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఈయన పేర స్థాపించబడినదే!

---

కన్నీటికి అడ్డులేదు. ఆ కన్నీటికి ఆశ్రయమిచ్చే కళ్ళకీ విసుగులేదు. మనిషి జవసత్వాలు ఇబ్బందులూ ఏవీ పట్టించుకోకుండా నిత్య నూతనంగా కన్నీటిని జారవిడుస్తూనే వుంటాయి అవకాశం చూసుకొని.

తనెన్నిసార్లు ఇలా ఏడ్చిందని! ఆడది ఏడ్చి సాధిస్తుందంటారు. ఒట్టిమాట. తన కన్నీటికి విలువ లేదు! అర్థం లేదు. అవి మనసును తడిపి మనిషిని కుదిపి సత్తువ లేకుండా చేశాయి. కొడుకు ఇంట్లోంచి వెళ్లినందుకు రెండేళ్ళనాడు కన్నీటి బొట్లు రాలాయి కానీ కొడుకును తిరిగి చూడలేకపోయింది. మళ్ళీ, కూతురు వెళ్ళబోతోంది. కాదు ఓడిపోయి తల వంచి, అయిష్టంగా వెడుతుంది. అప్పుడు తిరిగి తను ఏడుస్తుంది. తన జీవితపరమావధి ఏడుపేనా?

కామేశ్వరి తిరిగి వత్తిగిలి పడుకొంది. చీకటి వెక్కిరిస్తూ కనబడుతోంది-కిటికీలోంచి.

* * *

"అమ్మా నాకు భయంగా వుందే" అంది ప్రమీల. ప్రమీల గంటనుంచి బొమ్మై తల్లిని చూస్తూ వుంది. తన కన్నతల్లి తనకి ఆప్తురాలిగా స్నేహితురాలిగా మారుతుందని ప్రమీల ఊహించలేదు. భర్తచాటు ఆడది, యాభై ఏళ్ళ వయసుది కూతురు జీవితం కోసం, కూతురు సుఖం కోసం కన్న ప్రేమను పక్కకి నెట్టి నెచ్చెలిగా మారి సలహా యివ్వడం.... అదీ మామూలు సలహా కాదు.

"వెళ్ళు....నీ ఇష్టం. అతను నువ్వూ ఏ వూరు పోయినా సరే....కానీ సుఖపడంటి చాలు. నిన్ను బాధపెట్టడం ఇష్టం లేక నీ సంతోషానికి అడ్డురావటం ఎలాగో చేతకాక నీకే సలహా యిస్తున్నాను. పెళ్ళి చేసుకొని ఓ యింటిదానివికా. పిల్లల్ని కని తల్లివికా...."

"అమ్మా...." అంది ప్రమీల తల వంచుకొని,

"అవునే....చిన్నప్పుడు నా పక్కలో పడుకొని పూలగుత్తిలాంటి కాళ్ళతో నా కడుపులో

తన్నేదానివి. అది సహజం.... అంతేగానీ అందుకు నాకు కోపం రాదు....నీకు ఇష్టమైనవి అమర్చడం తల్లిగా నా విధి."

"అమ్మా....నాన్న రేపు అడిగితే ఏం చెప్తావ్?''

"నాకున్నది ఒకటే ఆయుధం. అది కన్నీరు'' కామేశ్వరి నవ్వేసింది.

"నా మీద కోపం లేదా?"

"లేదు....ఒట్టు.''

"అమ్మా....నేనూ రాజారావూ ఈ రాత్రికే బొంబాయి వెడతాం. నాన్నగారు మరీ గొడవ చేస్తే ఉత్తరం వ్రాయి....నేను వచ్చి ఆయన్ను బ్రతిమాల్తాను సరేనా....'' ప్రమీల దొడ్డి గుమ్మందాటి చీకటిలో కలిసిపోయింది.

కామేశ్వరి కళ్ళు వత్తుకొని తలుపు వేయ డానికి వెనక్కి తిరిగింది. ఎదురుగా భర్త!

"అంటే....అంటే....''

కామేశ్వరి మాట్లాడలేదు.

"నువ్వే దాన్ని ఇంట్లోంచి సాగనంపావన్న మాట."

కామేశ్వరి జవాబు చెప్పలేదు.

రంగనాయకులు అంతకు మించి కామే శ్వరిని నిలదీయలేకపోయాడు. వెళ్లి పట్టె మంచం మీద తలక్రింద చేతులు పెట్టుకొని పడుకొని చూస్తూ వుండిపోయాడు.

"క్షమించండి.''

రంగనాయకులు మాట్లాడలేదు.

"మిమ్మల్నే....మీ మనసుకు గాయం చేసాను తప్పు నాదే!"

"తప్పు నీది కాదు....నాది. నువ్వూ నాలాగే ఊహిస్తావనీ ప్రవర్తిస్తావనీ అనుకొన్నాను."

"ఏం చెయ్యమంటారు?'' ఏడుస్తూ వుండి పోయింది కామేశ్వరి.

"మంచిదేలే....మనలాగే వాళ్ళ జీవితాలు ఎందుకు వెళ్ళాలి? వాళ్ళు సుఖపడేతరం మనుషులు. నీలా నాలా పెద్దవాళ్ళ మాటకోసం పెళ్ళిళ్ళు చేసుకొని....''

"నా వుద్దేశం అది కాదు...." నెమ్మదిగా అంది కామేశ్వరి.

"అవును....నన్ను నా జీవితం, నిన్ను నీ జీవితం శపించాయి. అయిష్టంగా ఒకళ్ళ కొకళ్ళం ముడిపడ్డాం. మనలాగే వాళ్ళూ ఎందుకు బ్రతకాలి? వాళ్ళు అదృష్టవంతులు" రంగనాయకులు నవ్వేశాడు బిగ్గరగా. కామేశ్వరి భర్త వైపు చూసింది.

"ఆరోజు మీ అమ్మగారు గానీ, నాన్నగారు గానీ నీలా ప్రవర్తించి వుంటే నువ్వు ఎక్కడ వుండేదానివి? కామేశ్వరీ-జీవితం ఎంత విచిత్ర మైంది? మీ అమ్మగారు నీకు యివ్వలేని స్వేచ్ఛ, నువ్వు అమ్మవై కూతురికి యిచ్చావు. కానీ నేను చూడు, నాకు మావాళ్ళు వేసిన శిక్ష నేనుతిరిగి నా పిల్లలకి వెయ్యాలనుకొన్నాను. ఏం మనిషిని నేను....?"

కామేశ్వరి భర్తకి నచ్చజెబుతూనే వుంది చాలా సేపటివరకూ. ఓదారుస్తూనే వుంది మాటలతో....

చీకటిపోయి వెలుతురు వచ్చేవరకూ వాళ్ళి ద్దరూ జీవిత పర్యావలోకన చేసుకుంటూనే వున్నారు అలా. □

---

* అది చెయ్యకుండా మనం మరణించినా పరవాలేదన్న పనిని మాత్రమే రేపటికి వాయిదా వెయ్యి. —పికాసో.

* విశ్రాంతి తీసుకొనేందుకు కూడా సమయం దొరకనంత పనిలో మునిగి నప్పుడే కొంచెం విశ్రాంతి తీసుకో. —ఎస్. జె. హెచ్.

* పువ్వులకు సూర్యరశ్మి, మానవ జాతికి చిరునవ్వులూ అత్యవసరం. —జోసిఫ్ అడిసన్.